# పసుపులలో చలివేంద్రం ఏర్పాటు

**పసుపుల గ్రామ సర్పంచ్ నర్మదా రవికుమార్ గౌడ్**



**ప్రజానావ, నారాయణపేట:** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంను శుక్రవారం నాడు మరికల్ మండల పరిధిలోని పసుపుల గ్రామపంచాయతీ కార్యాలయంలో వద్ద జాతీయ పంచాయతీ కార్యక్రమంను నిర్వహించారు. ప్రతి ఒక్కరు తమ తమ ఇంటి దగ్గర పరిశుభ్రత ఉంచుకోవాలని అదేవిధంగా నీటిని వృధా చేయకూడదని పసుపుల గ్రామ సర్పంచ్ నర్మద రవి కుమార్ గౌడ్ గ్రామ ప్రజలకు తెలిపారు. మరియు గ్రామపంచాయతీ దగ్గర చలివేంద్రశీ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మహేష్ కుమార్, వార్డ్ మెంబర్లు గ్రామ సెక్రెటరీ శేఖర్,మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం




**ప్రజానావ, చౌడేపల్లి:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో,స్థానిక ప్రజల భాగస్వామ్యంతో పల్లెలను స్వయం సమృద్ధిగా మార్చడంలో పంచాయతీరాజ్ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆమెని గుంట స్వర్ణ గ్రామం నందు ప్రత్యేక అధికారి బి ఎంపీడీవో గఫూర్ ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది గ్రామ స్వరాజ్యం పాలకుల పాత్ర పంచాయతీ రాజు చట్టంలో గల పలు అంశాలను తెలియజేశారు అనంతరం మండలంలోని స్వర్ణ గ్రామ నందు గ్రామసభలు జరిగాయి ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంత ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# శేషకల్ప వాహనం పై ఊరేగిన మృత్యుంజయుడు



**ప్రజానావ, చౌడేపల్లి:** స్థానిక మృతుంజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారు శేషతలపంపై ఊరేగారు ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకుడు రాజశేఖర్ దీక్షితులు సమక్షంలో స్వామివారికి విశేషాలు అలంకరణ నిర్వహించారు. విగ్రహాలను ఉంచి పట్టణంలో పురవీధుల గుండా స్వామివారు పూజలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం వారు ఉభయదారులుగా వ్యవహరించారు. మృత్యుంజయశ్వర స్వామికి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు చుట్టుపక్కల భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

# పంచాయతీరాజ్ దినోత్సవం

**ప్రజానావ, చిలుకూరు:** సూర్యపేట జిల్లా చిలుకూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య మాట్లాడుతూ ప్రజాసామ్యానికి గ్రామ పంచాయితీలే పునాధులని అన్నారు. గ్రామాల అబివృద్దే దేశాబివృద్ధి అని అన్నారు. అనంతరం డ్రైనేజ్లలో దోమల మంధును పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ 'బెల్లంకొండ నాగయ్య, గ్రామ కార్యదర్శి షరీఫుద్దీన్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు



**ప్రజానావ, జగిత్యాల:** జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో వైశాఖ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం అష్టమి పర్వదినం పురస్కరించుకొని మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్రనామాల స్థోత్ర పారాయణం చేశారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, అమ్మ వారి ప్రసాదం, తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగిశీదని, తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమశీలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, మహిళా సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ట స్వాతి, భారతాల గీత, హర్షిణి, గంగవ్వ.అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**డాక్టర్ అజయ్ కుమార్**



**ప్రజానావ, గజ్వేల్:** ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ (సెకండరీ హెల్త్ కమిషనర్) డాక్టర్ అజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. అలాగే మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణం, ఓపీ విభాగం, ఇన్‌పేషెంట్ వార్డులు, ప్రసూతి విభాగం, అత్యవసర విభాగం, ల్యాబ్, ఫార్మసీ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, శుద్ధి నిర్వహణ, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణను మరింత పటిష్టంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. రోగులు ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి చికిత్స పొందే వరకు ప్రతి దశలో సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని, సిబ్బంది మర్యాదపూర్వకంగా స్పందించాలని ఆయన ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణంలో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని, వ్యర్థ పదార్థాలను రంగుల బిన్‌లలో వేరువేరుగా వర్గీకరించి నిబంధనల ప్రకారం సురక్షితంగా తరలించాలని తెలిపారు.

అలాగే ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవల నాణ్యత, మందుల లభ్యత, వైద్య పరికరాల వినియోగం, శుద్ధి చేసిన తాగునీరు, పరిశుభ్రత, సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉందని డాక్టర్ అజయ్ కుమార్ అభినందించారు. గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి కార్పొరేట్ స్థాయిలో సేవలు అందిస్తోందని పేర్కొంటూ ప్రజలందరూ ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకొని నాణ్యమైన వైద్యం పొందాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు మెరుగుపడితే ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, ఆర్ఎంఓలు డాక్టర్ రాజేష్, డాక్టర్ ప్రణీతి, సీనియర్ అసిస్టెంట్ సతీష్, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, ఫార్మసీ ఆఫీసర్లు విమల, ఎఫ్సిబా, శ్రీనివాసచారి, మోహన్ బండారి, శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మి, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ మెహరాజ్ భాను, హెడ్ నర్సులు జగదాంబ, ఉమామహేశ్వరి, వకుళాదేవి, నిర్మల, పుష్ప, హెల్త్ అసిస్టెంట్ వాసుదేవ్, టెక్నీషియన్ రాజు, ఆరోగ్యశ్రీ ఇన్‌చార్జి సురేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ జ్ఞానంతో గ్రామీణ అభివృద్ధి సాధించాలి



- కలెక్టర్ బి. సత్యప్రసాద్

**ప్రజానావ, జగిత్యాల:** శిక్షణలో నేర్చుకున్న అంశాలతో గ్రామీణ అభివృద్ధికి ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు. ఎం సి హెచ్ ఆర్ డి హైదరాబాదులో 6 వారాల శిక్షణ పూర్తి చేసిన ఎంపీడీవోలు కలెక్టరేట్లో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శిక్షణలో పొందిన జ్ఞానం,అనుభవాలను గ్రామస్థాయిలో అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసి సమస్యలను సమయానికి పరిష్కరించాలని తెలిపారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ సంఘీభావం




- కోరుట్లలో బీజేపీ నాయకుల మద్దతు..
- శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.5 కోట్ల ఎక్స్‌గ్రేషియా డిమాండ్

**ప్రజానావ, కోరుట్ల :** కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఆర్టీసీ కార్మికులు తమ హక్కులు, వేతనాల పెంపు, ఉద్యోగ భద్రతతో పాటు ఇతర సంక్షేమ అంశాల సాధన కోసం చేపట్టిన సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు భారతీయ జనతా పార్టీ నాయకులు సంఘీభావం ప్రకటించి కార్మికుల న్యాయమైన డిమాండ్లకు మద్దతు తెలిపారు. ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం ఆత్మబలిదానం చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.5 కోట్ల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు మండిపడ్డారు. సమ్మె శిబిరాన్ని సందర్శించిన బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వై. అనూప్ రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మినారాయణ, నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ గుంటుక సదాశివ్, జిల్లా నాయకుడు సుదవేణి మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, మాజీ కౌన్సిలర్ పెండం గణేష్, సీనియర్ నాయకుడు గిన్నెల శ్రీకాంత్, మ్యాకల గణేష్, ధమ్మా సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు కోరుట్ల డిపో ఉద్యోగులందరూ కలిసి జేఏసీగా ఏర్పడి సమ్మెలో పాల్గొంటున్నారు. ప్రధానంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, యూనియన్ల పునరుద్ధరణ, పెండింగ్ పీఆర్సీల అమలు, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆర్టీసీకి సంబంధించిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మొత్తం 32 డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని కార్మికులు కోరుతున్నారు. సమ్మె నోటీసు ఇచ్చిన అనంతరం జేఏసీ నాయకులను ప్రభుత్వం చర్చలకు పిలిచినా, ఆ చర్చలు విఫలమయ్యాయి. దీంతో సమ్మెకు దిగాల్సి వచ్చిందని కార్మిక నాయకులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జేఏసీ నాయకులను చర్చలకు ఆహ్వానించి సమస్యలను పరిష్కరించాలని కోరుట్ల డిపో ఆర్టీసీ జేఏసీ డిమాండ్ చేసింది. సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ఆర్టీసీ జేఏసీ తలపెట్టిన న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు బీజేపీ పార్టీ కార్మికుల వెన్నంటే ఉంటుందని హామీ ఇచ్చారు. కార్మికులు శాంతియుతంగా నిరసనలు కొనసాగిస్తూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమ్మె మూడో రోజుకు చేరుకున్న సందర్భంగా సంఘీభావం తెలిపిన బీజేపీ నాయకులకు ఆర్టీసీ కార్మికులు, జేఏసీ నాయకులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల ఐక్యతతో తమ హక్కులను సాధించుకుంటామని వారు స్పష్టం చేశారు.

